

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 29 | జూలై | 2025 | పేజీలు : 19




# మేడారం అభివృద్ధికి అడుగులు

**మహజాతరకు మహర్దశ కలిగే!**


**అభివృద్ధి పనులకు 5 కోట్ల నిధులు విడుదల**

**మంత్రి సీతక్క కృషితోనే ముందస్తుగా నిధులు మంజూరు**

తాడ్వాయి జూలై 28మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతర, ఈజాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు.కనుక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతర అభివృద్ధికి శాశ్వత పనులు ములుగు జిల్లాలో రాష్ట్ర మంత్రి సీతక్క సొంత నియోజకవర్గంలో మిగతా 2లో..

# శ్రావణ సందడి

**శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో లక్షపత్రి పూజలు**



కాళేశ్వరం జులై 28 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి సోమవారం శ్రావణ సందడి నెలకొంది. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో వేకువజాము నుంచే భక్తులు త్రివేణి మిగతా 2లో..

# యూనివర్సిటీ పేపర్ లీక్' చిత్రాన్ని ఆదరించాలి

**చదువుకునే పరిస్థితి నుంచి చదువు కొనుక్కునే పరిస్థితిలు వచ్చాయి**

**నటుడు,దర్శక నిర్మాత - ఆర్.నారాయణమూర్తి**

**వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సినిమా పోస్టర్ ఆవిష్కరణ...ఆగస్ట్ 22న చిత్రం విడుదల**



హన్మకొండ జులై 28 మేజర్ న్యూస్ (సూర్య): పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజీ సర్వ సాధారణంగా మారిందని,పేపర్ లీకేజ్ తో సమాజం నాశనం అవుతుందని నటుడు, దర్శక నిర్మాత ఆర్.నారాయణ మూర్తి అన్నారు.యూనివర్సిటీలో జరుగుతున్న సమస్యల పై ఆర్ నారాయణ మూర్తి దర్శకత్వంలో రూపొందిన యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రాన్ని ఆదరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ ప్రెస్ క్లబ్ లో సినిమా వాల్ పోస్టర్ మిగతా 2లో..

# ముల్కనూర్ డెయిరీ విజయపథం



**డెయిరీ సభ్యులకు రూ.15 కోట్ల 47 లక్షల బోనస్**

**ఘనంగా ముల్కనూర్ మహిళా డెయిరీ 23వ వార్షికోత్సవం**



## శ్రావణ సందడి



మొదటి పేజీ తరువాయి..

సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. తెలంగాణ మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారికి అభిషేకం, శుభానందదేవి అమ్మవారి ఆలయంలో మహిళలు కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు. సాయంకాలం సంధ్య సమయంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం లో లక్షపత్రి పూజలు చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత, గోదావరి నది పరవళ్ళు తొక్కుతుంది. దీంతో పుష్కర ఘాటు మెట్ల పైనుండి ప్రవహిస్తుండడంతో గోదావరి జల కళ సంతరించుకుంది. గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తూ ఉండడంతో భక్తులు స్నానాలు ఆచరించేందుకు గోదావరి నది లో మోకాళ్ళ లోతు మించి వెళ్ళకుండా కాళేశ్వరం ఎస్సై జి. తమాషా రెడ్డి పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

## ముల్కనూర్ డెయిరీ విజయపథం



భీమదేవరపల్లి, జూలై 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మహిళా సహకార డెయిరీ 23వ వార్షిక మహాసభ సోమవారం డెయిరీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. డెయిరీ సీనియర్ డైరెక్టర్ మామిడాల శోభారాణి అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథిగా ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. 203 పాల ఉత్పత్తి సంఘాలతో 23045 మంది సభ్యుల సహకారంతో ప్రతి ఏటా 2 కోట్ల లీటర్లకు పైగా పాలు సేకరిస్తూ, 180 కోట్ల వ్యాపారం చేసే స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. మహిళలు సమిష్టి కృషితో ఆర్థికాభివృద్ధి దిశగా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.15 కోట్ల 47 లక్షల బోనస్ ను డెయిరీ సభ్యులకు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఈ సంవత్సరం గేదె, ఆవు పాల విభాగంలో ముల్కనూర్ గ్రామానికి చెందిన అలుగు రజిత రూ.6,82,590, సిర్సపల్లి గ్రామానికి చెందిన గుజ్జ అరుణ రూ .22,40,947 పాల బిల్లు పొంది, అగ్రస్థానంలో నిలిచినందుకు వారిని ఘనంగా సన్మానించారు. ఉత్తమ పాల ఉత్పత్తి సంఘాలు వంగర పాల పరిమాణం, భీమదేవరపల్లి సహకార పద్ధతులు, ముత్తారం తండా సభ్యుల లావాదేవీలు, ఉల్లంపల్లి పాడి పశువుల నిర్వహణ, ఇందిరానగర్ ఆర్థిక లావాదేవీల అంశాలను పరిగణలోకి తీసుకొని వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, ఆయా సంఘాల అధ్యక్షులు, పాడి రైతులు, డెయిరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధికి అడుగులు



మొదటి పేజీ తరువాయి..

వచ్చే మహజాతరకు (మేంటెన్స్) నిర్వహనకు గాను ప్రభుత్వం రూ 5 కోట్లనిధులను విడుదల చేసింది. మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధతీసుకోని సి ఎం దృష్టికి తీసుకెళ్లి మెంటెన్స్ కింద నిధులను ముందస్తుగా మంజూరిచేసి విడుదల చేసినట్లు ఆయా శాఖల అధికారులు తెలిపారు.ఆర్ అండ్ బి అధికారులకు జాతరలో గెస్ట్ హౌస్ లేదు. ప్రస్తుతం ఏదొక భవనంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. జాతర సమయంలో అధికారులు ఇబ్బందులు పడుతున్నామని మంత్రిదృష్టికి తీసుకెళ్లారు.నిధులు మంజూరితో వారంలో భవనం నిర్మించుటకు భూమిపూజను చేయనున్నట్లు తెలిపారు.అంతేకాకుండా జాతరకు తరలివస్తున్న వేలాదిమంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా శానిటేషన్,తాగునీరు పనులు చేపట్టనున్నారు. దేవాదాయ శాఖ ద్వార పనులుచేపట్టనున్నారు.ఈ 5 కోట్లనిధులను భక్తులకు కావలసిన పనులు చేపట్టనున్నారు గతంలో ఎన్నడుకూడ ఏ ప్రభుత్వం మహజాతరకు 5 నెలలముందుగా మేంటెన్స్ కింద నిధులను మంజూరిచేసిన దాఖలాలు లేవంటున్నారు. కాంగ్రెసు ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుని చేస్తుందని మంత్రి సీతక్క కు ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని. మహ జాతరకు మహర్దశ కలిగిందని ములుగు మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగకళ్యాణి,మండలపార్టీ అద్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, లచ్చు పటేల్,మేడారం మాజి ఎం పి టి సి బత్తినిరాజు,సాకార సంఘం చైర్మెన్ పులి సంపత్, మాజి సర్పంచు ఇర్ప సునీల్ దొర హర్షంవ్యక్తం చేశారు.

# యూనివర్సిటీ పేపర్ లీక్' చిత్రాన్ని ఆదరించాలి




మొదటి పేజీ తరువాయి..

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సినిమా దర్శక,నిర్మాత, నటుడు పీపుల్ స్టార్ ఆర్.నారాయణ మూర్తి మాట్లాడుతూ ఈరోజుల్లో ఎక్కడ చూసిన పేపర్ లీకేజ్ అనేది సర్వసాధారణంగా మారిందని,ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల పేపర్ లీక్ అవ్వడం ఎంబీబీఎస్,ఇంజనీరింగ్ విద్యార్థుల పరీక్ష పత్రాలు లీక్ అవ్వడం అంటే ఈ సమాజాన్ని నాశనం చేయడమేనని అన్నారు.కార్పొరేట్ కబంధహస్తాలలో ఈరోజు విద్య ఇరుక్కొని పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.సేవా రంగంగా ఉండాల్సిన విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపార రంగంగా మార్చారని మండిపడ్డాడు తన సినిమాని ప్రజలు, కవులు, కళాకారులు,మేధావులు, నిరుద్యోగులు విద్యార్థులు అధిక సంఖ్యలో చూసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్ పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్,ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు సాయి మాట్లాడుతూ కళామతల్లి ముద్దుబిడ్డ సామాజిక అసమనతులపై, విద్య, వైద్యం, క్లాసిఫికేషన్, క్యాస్టిఫికేషన్ అంశాలపై తన జీవితాన్ని సినిమా రంగానికి అంకితం చేసి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సినిమా రూపంలో ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ వెండితెరపై దశాబ్దాలుగా మన జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లకు కట్టినట్టు చిత్రంలో ఉందన్నారు.చదువుకునే రోజుల నుండి చదువు కొనుక్కునే పరిస్థితుల ఈ చిత్రాన్ని రూపొందించడం జరిగిందని,ఇది కేవలం సినిమా మాత్రమే కాదని విద్యార్థుల జీవన పరిణామ క్రమంలో వర్సిటీలోఎదురయ్యే



సమస్యలను కళ్ళకు కట్టినట్లు ఈ సినిమాలో చూపించడం జరిగిందని అన్నారు.విద్యార్థులు,విద్యార్థి సంఘాలు, మేధావులు,కవులు, కళాకారులు సినిమాను ఆదరించి వీక్షించి ప్రమోట్ చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ,జిల్లా సమితి సభ్యులు, సిపతి వినయ్,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ.పిడిఎస్యు యూనివర్సిటీ అధ్యక్షుడు విజయ్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్,నాయకులు వినయ్,హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయం చైర్మన్ ను సన్మానించిన గ్రీన్ వుడ్ పాఠశాల యజమాన్యం



మహాదేవపూర్ జులై 28 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయం చైర్మన్ గా ఎన్నికైన కోట రాజబాబును మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల యజమాన్యం ఘనంగా సత్కరించారు. గ్రంథాలయం చైర్మన్ కోట రాజబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానం, విద్య, సంస్కృతిక అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని విద్యార్థులు, పరిశోధకులు సాధారణ ప్రజలకు అందరికీ జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా ఉపయోగపడతాయని చిన్నతనం నుంచి పుస్తక పఠనంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అత్యుత్తమ లక్షణాలు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. కోట రాజబాబు గతంలో రెండు పర్యాయాలు గ్రామ సర్పంచిగా కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ గా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పలు పదవులు కొనసాగించడంతోపాటు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా ఎన్నిక కావడం హర్షనీయమని పాఠశాల యజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజకుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య



మల్హార్, జూలై 28 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఆకుల ఓదెలు కుటుంబాన్ని సోమవారం తాడిచర్ల ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య పరమార్షించి ప్రగడ సానుభూతిని తెలిపి మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుదండు రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండల సి.ఐ.గా ముత్యం రమేష్

### మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



వెంకటాపురం, నూగూరు జులై 28 , సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండల సీఐ గా ముత్యం రమేష్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన, సీఐ ముత్యం రమేష్ ను వెంకటాపురం మండల తెలుగుదేశం పార్టీనాయకులు, ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాన్ కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కమిటీ అధ్యక్షుడు తాళ్లూరు లక్ష్మణరావు పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూరి పట్టాభిరామ రావు కమిటీ సభ్యులు ఆలోకం నరేష్ జెమిడి రామారావు పాల్గొన్నారు.

# శ్రీ ఆండాళ్ తల్లి జన్మోత్సవం వైభవంగా

### కొడవటంచ ఆలయంలో శ్రావణమాస శోభ

### ఆడపడుచుల మొక్కులు.. అర్చకుల ప్రత్యేక పూజలు

రేగొండ, జులై 28, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో, శ్రావణ మాస శోభను చాటుతూ శ్రీ ఆండాళ్ తల్లి తిరునక్షత్రం (జన్మోత్సవం) వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్ తెలిపిన వివరాల ప్రకారం... అమ్మవారికి ఉదయం 10 గంటల నుంచి కుంకుమార్చనలు, ఒడి బియ్యం, ప్రత్యేక





పూజలు అర్చకులు నిష్టతో నిర్వహించారని, అనంతరం నివేదన చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ పుణ్యఘట్టనలో పాల్గొనేందుకు మండల నలుమూలల నుంచి భక్తులు, మహిళలు, గ్రామస్థులు పెద్దఎత్తున హాజరయ్యారు. తల్లికి మొక్కులు చెల్లించుకుంటూ ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. సాంప్రదాయ రీతిలో నిర్వహించిన వేడుకలు భక్తుల మనసులను హత్తుకున్నాయని, భవిష్యత్తులోనూ ఈ తరహా విశిష్టమైన ఉత్సవాల ద్వారా దేవస్థానం ఖ్యాతి మరింత పెరిగేలా ఆలయ కమిటీ కృషి చేస్తుందని ఈవో మహేష్ వెల్లడించారు.

## ఇందిరమ్మ రాజ్యంలోఅర్హత ఉన్న ప్రతివారికి రేషన్ కార్డులుఅందుతాయి

### మండల పార్టీ అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్

### లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నెల్లికుదురు జూలై 28 మేజర్ న్యూస్(సూర్య) : ఇందిరమ్మ రాజ్యంలో అర్హత ఉన్న ప్రతివారికి రేషన్ కార్డులుఅందుతాయని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని శ్రీరా మగిరి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ,రేషన్ డీలర్ల అధ్యక్షతనపిఎసిఎస్ ఆవరణం లో మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు బెల్లి నరసయ్య, యువనాయకులు మాధురి ప్రశాంత్ చేతుల మీదుగా130 మంది కుటుంబాల లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసి,35మందికి ఇందిరమ్మ ఇండ్లపట్టాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు పరిపాలించినప్పటికీ ఏ ఒక్క పేదవా డికిరేషన్ కార్డు గాని,ఇండ్లను గాని పంపిణీ చేయలేదని ప్రజలను మోసం చేస్తూదోచుకుతిన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుంకరి మధు,మాజీ సర్పంచ్ డోనికెన జ్యోతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోమిరెడ్డి,శీలం అశోక్, గాజులవసంత, సంజీవ, పోతారాజు సుమలత, శ్రీశైలం, రేషన్ డీలర్లు పగిడిపెల్లి లలిత,ఆవుల సంధ్య, నర్సింగఅశోక్, ఆవుల వెంకన్న,గుర్రాలనరేష్, పగిడిపెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన కిరాణా వర్తక సంఘం సభ్యులు

కాటారం,జూలై 28 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నూతనంగా నియమితులైన మాజీ ఎంపీపీ పంతకాని తిరుమల సమ్మయ్య లను సోమవారం ఆదర్శ నగర్ లోని స్వగృహంలో కాటారం కిరాణా వర్తక సంఘం సభ్యులు పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా మార్కెట్ చైర్ పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ వీరు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కాటారం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని, గోదాం లను వ్యవసాయ మార్కెట్ కు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా చూడాలని,వ్యవసాయ మార్కెట్ ఇంకా అభివృద్ధి పథంలో నడవడానికి కృషి చేయాలని కోరాడు.కాటారం డివిజన్ లోని ఐదు మండలాల రైతులకు ఉపయోగపడే విధంగా కాటారంలో కోల్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలని చైర్మన్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్ తో పాటుగా ప్రధాన కార్యదర్శి రత్న రవి,వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి లచ్చిరెడ్డి,ఉపాధ్యక్షుడు కట్ల రాజయ్య,వర్తక సంఘం సబ్యులు బీరెల్లి రమేష్,శాన్వి సూపర్ మార్కెట్ రాజు,వంశీ,అల్లాడి ఓం ప్రకాష్,అల్లాడి కిరణ్ కుమార్,రమేష్,దారం నంద



కిషోర్,బాసాని రవి,ఎస్ మార్ట్ రవి,చిట్టూరీ శ్రీనివాస్,ముక్క శ్రీనివాస్,ఉప్పల గోవర్ధన్,దారం నగేష్ కుమార్,సంతోషం ప్రవీణ్ రెడ్డి,శెనిగరం మల్లారెడ్డి,చీర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

# వేగవంతం చేయాలి



## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం**



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి గురించి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ ఆత్మారాం, డీఈలు, ఏఈలు కలెక్టర్ కు వివరించారు. అభివృద్ధి పనుల స్థాయిలను, పనుల పర్యవేక్షణ, ఎప్పటి వరకు పూర్తి చేస్తారు, అభివృద్ధి పనుల విస్తీర్ణం, ఎంత శాతం పనులు పూర్తయ్యాయనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. సమావేశంలో డీఈలు శ్రీనివాసరావు, జయశంకర్, శిరీష, యుగంధర్, ఏఈలు పాల్గొన్నారు.

**లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకూడదు**

**నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించాం**

**పేదలైన లబ్ధిదారులకు అధికారులు సహకరించాలి**

**సమస్యలను లబ్ధిదారులకు వివరించాలి**

**మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని, అధికారులు కృషి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని 7 మండలాల కు గాను 3500 ఇండ్లు కేటాయించ గాజనగామ జిల్లాలోని 5 మండలాలలో 2486, హన్మకొండ జిల్లాలోని 2మండలాలలో 1014 ఇండ్లు చేపట్టడం జరిగిందన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలలోని ఇందిరమ్మ ఇల్లు ఫేజ్-1, 2 లలో చేపట్టిన నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్దిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్దిదారులును ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. ఇప్పటి వరకు మంజూరు అయిన ఇళ్లన్ని 100శాతం పనులు ప్రారంభం కావాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి సిద్ధంగా లేనివారికీ నోటీసులు ఇవ్వాలని, ఆగస్టు 3వ తేదీ వరకు మండలాలు, గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం జరగకూడదని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే లబ్ధిదారులకు వివరించాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికీ డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు.



చాలా మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పునాదిలో మట్టి నింపుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్థానికంగా ఇసుక, మట్టి తరలించు కోవడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులు అనుమతి ఇవ్వాలని అలాగే అక్రమంగా తరలింపుకు పాల్పడితే ఉపేక్షించవద్దని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నియోజకవర్గంలో ఈ నెల 31వరకు 90శాతనికి పైగా గ్రౌండింగ్ కావాలని అన్నారు. కొంత మంది సాంక్షన్ ప్రొసీడింగ్ రాకముందే పునాది నిర్మాణం చేసుకున్నారని, వారికి సైతం బిల్లులు వచ్చే విధంగా అధికారులుచర్యలు తీసుకోవాలని సూచించారు. ఆగస్టు 3వ తేదీ వరకు మండలాలు, గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రతి లబ్దిదారుడు ఇంటిని నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, అదే విధంగా ఇతరత్రా సమస్యలు రాకుండా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీఓ వెంకన్న, హౌసింగ్ పిడి లు, జనగామ మత్రు నాయక్, హన్మకొండ సిద్దార్థ, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, ఎంపిడిఓ లు, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి

### జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్

వరంగల్ టౌన్, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తెలిపారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయం లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పయ్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినతులు పెండింగ్ లో ఉండకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్ రవీందర్ రాడేకర్ హెచ్ ఓ లు





రమేష్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక పథకాల అమలు పక్కాగా జరగాలి

### ప్రభుత్వ ఆదేశాలను తూ చా తప్పకుండా పాటించాలి

### సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అప్రమత్తం గా ఉండాలి

### పర్యవేక్షణ అతి ముఖ్యం... ప్రతీ శుక్రవారం స్కూల్ డే

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ సూర్య జిల్లా ప్రతినిధి, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: ప్రతిష్టాత్మక పథకాల అమలులో అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పని చేస్తున్నారని ఇదే స్ఫూర్తి తో ప్రభుత్వ ఆదేశాలను తూ. చ తప్పకుండ పాటిస్తూ.. వివిధ అంశాలలో జిల్లా ప్రగతి బాగుండేలా కృషి చేయాలనీ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణి అలాగే జిల్లాకు సంబంధించిన గ్రీవెన్స్ దరఖాస్తు ల పరిష్కారం లో పెండింగ్ ఉండదన్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను విచారించి అందుకు సంబందించిన సమాచారాన్ని దరఖాస్తు దారునికి తెలిపి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు . గ్రీవెన్స్ అనంతరం వివిధ ప్రాధాన్యత అంశాల పైన కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవర్షాకాల నేపథ్యంలో మండల స్పెషల్ అధికారులు అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లా లో ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా చూడాలని తెలిపారు.మండల తహసిల్దార్, పోలీస్, ఎంపీడీవో తదితర శాఖల అధికారులు సమావేశాలు పెట్టుకుని గత వర్షాల వల్ల ప్రభావితమైన ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్య, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయలని, శానిటేషన్ నిర్వహణ పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మున్సిపల్, గ్రామాల పరిధిలో ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ బాధితులు ఉన్నారని తెలిస్తే అక్కడికి డిఎంహెచ్వో, డిపిఓ, మున్సిపల్ కమిషనర్ వెంటనే వెళ్లి వారికి మెరుగైన వైద్యం అందేలా చూసి మరొకరు జ్వరాల బారిన పడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఓపి పేషంట్ కి టెస్టులు జరగాలని, వారు జ్వరాల బారిన పడకుండా ముందస్తుగా మెరుగైన వైద్యం అందించాలన్నారు ఎక్కడైనా ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేరు అనే విషయం తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి శుక్రవారం స్కూల్ డే గా పెట్టామని, స్పెషల్ అధికారులు వాళ్ళ మండలాల పరిధిలో గల పాఠశాలలను, రెసిడెన్షియల్ హాస్టల్ ని పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా లేదా, వంటకు ఎలాంటి కూరగాయలు వాడుతున్నారు, వంట సరుకుల నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. తాజా కూరగాయలను మాత్రమే వంటకు ఉపయోగించేలా అలాగే ఇతరత్రా వంట సరుకులు అన్ని ఫ్రెష్ గా ఉన్నవి మాత్రమే వాడుతున్నారా లేదా అని పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ వేగంగా జరుగుతోందని, నిర్మాణాలన్ని అయిపోయే వరకు ఇలాగే వేగవంతంగా జరిగేలా నిరంతర మానటరింగ్ ఉండాలన్నారు. యూరియా అమ్మకాల మీద రోజూ తనిఖీ లు చేస్తూ నిఘా పెట్టి ప్రతీ రోజూ నివేదిక సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవోలు, కలెక్టరెట్ ఏవో,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.





# ఐసిసిసి సమన్వయం తో పారిశుధ్య నిర్వహణ జరగాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### శానిటేషన్ ఐసిసిసి అధికారులు,

### సిబ్బందితో సమావేశం

వరంగల్ టౌన్, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)సమన్వయం తో పారిశుధ్య నిర్వహణ జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో శానిటేషన్, ఐసిసిసి అధికారులు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కమర్షియల్ గార్బేజ్ కు సంబంధించి జవాన్లు రోజు వారిగా చేసు న్న చేత్తకు సంబంధించిన సమాచారాన్ని ఐసిసిసి కి అందజేయా లని తెలిపారు. బట్టల బజార్ ప్రాంతానికి సంబంధించి సుమారు 40 మంది జవాన్లు విధులు నిర్వహిస్తున్నారని, రోజువారీగా వారు చెత్తను ఏ మేరకు సేక రిస్తున్నారని, ఇందుకు సంబంధించిన జియో టాగింగ్ తో పాటు సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే సమగ్ర సమా చారం సేకరించాలని అధికారు లను ఆదే శించారు. 4 వ డివిజన్ పరిధి లోని పెద్దమ్మ గడ్డ ప్రాంతం లో నేషనల్ హైవే కు సంబంధించిన రోడ్డు సమస్యాత్మకంగా ఉందని, అట్టి సమస్యను పరిష్కరించా ల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని వాహనాలకు ట్రాకింగ్ పాయింట్ ను ఏర్పాటు చేయాలని, ఐసిసిసితో సమన్వయం చేసుకుంటూ ఏ వాహనం ఏ ప్రాంతంలో ఎంతసేపు పని చేసింది, ఎంత కలెక్ట్ చేసింది, సంబం ధిత సమాచారం తెలుసుకోవాలని పేర్కొన్నారు. ట్రాకింగ్ చేయా ల్సిన పరిస్థితులు ఏర్పడితే సంబంధిత డ్రైవర్ తో మాట్లాడడానికి వీలుగా నంబర్లు అందుబాటులో ఉండాలని, వాహనాలకు సంబంధించిన రోజు వారి డేటా అందజేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ కు సంబంధించి సుమారు 550 వాహనాలు పనిచేస్తున్నాయని ఇందుకు సంబంధించిన డ్రైవర్ల సమాచారం అందుబాటులో ఉందని ప్రతీ డ్రైవర్ ఎంత ఉత్పత్తిని సాధిస్తున్నారు సంబంధిత సమాచారాన్ని సేకరించాలని, 180 బ్లాక్ పాయింట్లకు సంబంధించి డ్రైనేజీలను జవాన్లు శుభ్రం చేయిస్తున్నారో లేదో చూడాలని చేయడానికి ముందు చేసిన తర్వాత సంబంధిత ఫోటోలను పంపించాలని వాటికి జియో ట్యాగ్ చేయాలని మేయర్ అన్నారు. కార్యక్రమం లో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి ,ఏం హెచ్ ఓ డా.రాజేష్ ,సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, నరేందర్, గోల్కొండ శ్రీను ,ఐ టి మేనేజర్ రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు ఐ సి సి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలి

### అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూలై 28 మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో ప్రజలు 59 దరఖాస్తులను అందచేశారని తెలిపారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు చర్యల నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కల్లెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ రవి,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి**

**చెరువుల కుంటలు నిండి కట్టలు తెగే అవకాశం**

**ఉన్న ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి**

**ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంకా**



ఏటూరునాగారం. జులై 28.మేజర్ న్యూస్ సూర్య: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నేపథ్యంలో జిల్లా అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంకా సూచించారు.సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంక ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఐ టి డి ఏ, ఏటూరు నాగారం సమావేశ మందిరంలో ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి అధికారులతో భారీ వర్షాలు, వరదల పై సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధి కారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంకా మాట్లాడుతూ భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో గోదావరి, జంపన్న వాగు ప్రవాహ ప్రాంతాలు ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. గోదావరి, జంపన్న వాగు, రామప్ప, లక్నవరం పరీవాహక ప్రాంతాలతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. జిల్లాలో జలదిగ్బంధం, చిక్కుకున్న ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు గుర్తించి, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. స్థానిక పరిస్థితుల గురించి



జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్ధవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద






హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు . ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100% ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు . గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని , శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్, ఐ టి డి ఏ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. అంతకముందు దొడ్ల, కొండాయి బ్రిడ్జిని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంకా పరిశీలించారు. అనంతరం రామన్న గూడెం లో గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఏపీఓ వసంత రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## పొర్లు దండాలు పెట్టి మొక్కు తీర్చుకున్న భక్తురాలు



స్టేషన్ ఘనపూర్, జులై 28,మేజర్ న్యూస్(సూర్య): శ్రావణ సోమవారం అత్యంత పవిత్రమైన వారముగా భావించిన భక్తులు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని మర్రిచెట్టు శివాలయంలో భక్తిశ్రద్ధలతో అర్చనలు, అభిషేకాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తురాలు మునిగల రాధిక పొర్లు దండాలు పెట్టి తన మొక్కులు సమర్పించుకున్నారు. అర్చకులు రామలింగయ్య శర్మ, శ్రీనివాస్ శర్మ, ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

---

## నారుమడులలో పొలాలలో నిల్వ ఉన్న వర్షపు మురుగునీరును తీసివేయాలి

**మండల వ్యవసాయ అధికారి యాస్మిన్**

**పంట పొలాలను పరిశీలించిన మండలవ్యవసాయ అధికారి**

నెల్లికుదురుజూలై 28 మేజర్ న్యూస్(సూర్య): గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకునారుమడులలో పంట పొలాలలో నిల్వ ఉన్న వర్షపు మురుగునీరునితీసివేయాలని మండల వ్యవసాయ అధికారిని యాస్మిన్ అన్నారు.సోమవారంమండలం లోని మునిగలవీడు, నెల్లికుదురు శివారులో వరి,పత్తి పంటలను వ్యవసాయశాఖ ఆధ్వర్యం లో మండల వ్యవసాయ అధికారి షేక్ యస్మీన్ పరిశీ లించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నీటిముంపుకు గురిఅయిన నారుమడులలో వరిపొలాల లోనుండి మురుగు నీటిని వెంటనే తీసివే యాలి. వర్షాలు తగ్గిన తరువాత, ఇప్పటివరకు నారు వేసుకొని రైతాంగం ఇప్పుడు కురిసిన వర్షాలను సద్విని వినియోగం చేసుకొని పొలాలను దమ్ము చేసి నేరుగా వరి వెదజల్లే పద్ధతిలో గాని లేదా డ్రం సీడర్ ద్వారా వరి పంటను నేరుగా విత్తె పద్ధతిలో వరిని వేయవలెనని,దీని ద్వారా 10 నుంచి 15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుంది అంతేకాకుండా 12 కిలో లవిత్తనం ఎకరానికి సరిపోతుందని ,నేరుగా విత్తె పద్ధతిలో స్వల్ప కాలిక సన్నగింజ రకాలను (120-125 రోజులు) ఎంచుకోవాలనిఅన్నారు. ప్రత్తిప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడతెగులు తేలికగా ఆశించవచ్చని,వర్షాలు తగ్గిన తరువాత వడ తెగులు సోకిన మొక్కల మొదల్ల దగ్గర 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వారం వ్యవధిలో రెండుసార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలనిఅలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగేఎరువులైన మల్టీ కె ఒకకిలో ఎకరానికి లేదా500 ఝుజూ నానో యూరియా ఎకరానికి 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసినట్టే తగిన ఫలితం ఉంటుందనిఅన్నారు.వారితో ఏఈఓలు వాళ్లమల ప్రవీణ్,ప్రతిభ తదితరులు వున్నారు.



# పాత్రికేయులు విశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: పాత్రికేయులువిశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కరీంబాద్ లో గల తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహించిన వృత్తి నైపుణ్యత శిక్షణ ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ నిజనిర్ధారణ జర్నలిజంలో ఒక ముఖ్యమైన భాగమని, జర్నలిస్టులు కచ్చితంగా నిజాలను నిర్ధారించుకున్న తర్వాతే నిర్భయంగా వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వార్తల గురించి సమగ్ర పరిశోధన చేసి మూలాలను తనిఖీ చేసి, సమాచారం యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించి తదుపరి వార్తలు రాయాలని తెలిపారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నియమాలను పాటించాలన్నారు. ఖచ్చితమైన నమ్మదగిన సమాచారం అందించడం ద్వారా జర్నలిస్టు సమాజానికి సేవ చేసిన వారు అవుతారు పేర్కొన్నారు. నైతిక విలువలు పారదర్శకత కలిగిన వార్తలు రాసినప్పుడే జర్నలిస్టులపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వార్తల సేకరణ సులభమవుతుందన్నారు. భవిష్యత్తులో పత్రికల నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించ నుందన్నారు. జెడ్పి సీఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తూ వార్తలు సేకరించాలన్నారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానం గా ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో వార్త వైరల్ గా మారుతోందని, సామాజిక మాధ్యమాల్లో ఒకే అంశాన్ని పదే పదే ప్రచారం చేస్తూ అబద్దాన్ని నిజం చేసేందుకు పోటీ పడుతున్నారని, ఈ నేపథ్యంలో పాత్రికేయులు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డేటా జర్నలిజం గురించి తెలుసుకోవాలన్నారు.రెండో రోజు జరిగిన శిక్షణ తరగతుల్లో 99 టీవీ స్టేట్ బ్యూరో తోట భావనారాయణ గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియాపై వివరించారు.






పరిశోధనాత్మక కథనాల చీఫ్ ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి పరిశోదాత్మక కథనాలు, నేర వార్తలు, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్ తదితర అంశాల గురించి కూలంకశంగా వివరించగా, దిశ దినపత్రిక చీఫ్ ఎడిటర్ మార్కండేయ వార్త కథనాలు, ప్రత్యేక కథనాలను రాసే సమయంలో పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి వివరంగా తెలిపారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన పాత్రికేయులకు ముఖ్య అతిధులు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేష్ రెడ్డి, డబ్ల్యూ జే ఐ జే యు అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, డి పి ఆర్ ఓ అయూబ్ అలీ, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ వరుణ్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై.28, మేజర్ న్యూస్ (సూర్య): గ్రీవెన్స్ దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ లు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా సీరోలు మండలం కాంపెల్లిగ్రామానికి చెందిన పుల్సాని రజిత, పుల్సాని శశిరేఖ తమ భూమి పి.ఓ.బి లో ఉందని అట్టి దాని నుండి తీసివేసి తమకు న్యాయం చేయాలని కోరారు.జిల్లా ఇఖ్ఛీ ఉపాధ్యక్షులు బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా ఎంపిక అయిన విద్యార్థులకు వెంటనే కార్పొరేట్ స్కూళ్ళలో అడ్మిషన్ ఇప్పించాలని, వారికి కావలసిన పుస్తకాలు, ఇతర వస్తువులు ఎలాంటి రుసుం లేకుండా ఇప్పించాలని కోరారు.గార్ల మండలం మర్రిగూడెం,లోక్యాతండ కు చెందిన భూక్య కిషన్ తనకు ఉన్న భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు సర్వే డిపార్ట్మెంట్ వారు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చినప్పటికీ అట్టి భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అడ్డు పడుతున్నారని, తన భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు పర్మిషన్ ఇవ్వగలరని కోరారు.నేరెడ గ్రామానికి చెందిన రైతులు గతంలో (1970-72) లో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అప్పటి ప్రభుత్వం సర్వే నెం.545/1 లో గల 4 ఎకరాల 14 గుంటల భూమిని 47 మందికి సూమారు 14 గుంటల చొప్పున ఇచ్చారని, ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని, 2013-14 సం.లో మా పేర్లు రెవెన్యు రికార్డుల నుండి తొలగించారని అట్టి భూమి ప్రభుత్వ భూమి అని దుష్ప్రచారం చేస్తున్నారని తమరు మాకు న్యాయం చేయాలని కోరారు.బయ్యారం మండల బయ్యారం గ్రామ



పంచాయతీకి చెందిన సిరిగద్దె మంజుల తన భర్త ఇర్సులాపురం గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న క్రమంలో 2003 సం.లో మరణించారని తనకు ఎలాంటి జీవనాధారం లేదని తనకు బయ్యారం గ్రామ పంచాయతీలో నైట్ వాచ్ మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరారు.ఈ సందర్భంగా నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబందించి (169 ) వచ్చిన దరఖాస్తులను సంబందిత శాఖా అధికారులకు చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓమధుసూధనరాజు, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, మైనారిటీ డెవలప్మెంట్ అధికారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, ఇంచార్జ డి.డబ్ల్యూఓ శిరీష, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఎల్.డి.ఎం. యాదగిరి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్,, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంతాల్లో స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు తప్పనిసరి

### సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి

### మునిసిపల్ కమిషనర్ లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

### నగరం నుండి హాజరైన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



వరంగల్ టౌన్, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: పట్టణ ప్రాంతాల్లో స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు తప్పనిసరి అని సిడిఎంఎ డాక్టర్ టి కే శ్రీదేవి అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్త మునిసిపల్ కమిషనర్ లు అధికారులతో సిడి ఏం ఏ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హాజరై స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు కు గల అవకాశాలను తెలిపారు. ఈ సందర్భం గా సిడిఎంఎ మాట్లాడుతూ స్పాంజ్ పార్కుల ఏర్పాటు చెన్నై నగరంలో విజయవంతం గా కొనసాగుతుందని భారీ వర్షాలు కురిసే క్రమంలో డ్రైనేజీల పైన పూర్తి భారం పడకుండా అందుకు అనుగుణంగా నిర్మించిన రీఛార్జ్ బోర్ వెల్స్ లోకి అట్టి నీటిని పంపించి నిల్వ చేయడంతో పాటు భూగర్భ జలాలు పెరగడానికి ఇవి దోహదం చేస్తాయని అన్నారు. నగరానికి కనీసం ఒక స్పాంజ్ పార్కు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భం గా కన్సల్టెంట్లు స్పాంజ్ పార్కు నిర్మాణానికి సంబంధించిన అంశాలను వివరించారు. స్పాంజ్ పార్కుల నిర్మాణానికి సంబంధించి మూడు రోజులలోగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని సి డి ఎం ఏ కమిషనర్లు, అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు అవకాశం ఉందని ఇందుకోసం అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్దేశిత గడువులో గా ప్రతిపాదన పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ ఈ మహేందర్, హెచ్ ఓ రమేష్ డి ఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

**హాస్టల్స్ కు కేటాయించిన ప్రతి అధికారి తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలి**

**హాస్టల్స్ లో ఆహారం, తాగునీరు, పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కలెక్టర్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు తమ అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజలు 283 వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, హాస్టల్స్ తనిఖీ, పర్యవేక్షణ, తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఇటీవల హాస్టల్స్ తనిఖీ చేసినప్పుడు అక్కడ గుర్తించిన అంశాలు, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణకు తమకు కేటాయించిన హాస్టల్స్ కు తనిఖీ కి వెళ్ళినప్పుడు బేసిక్ చెక్ లిస్టు ప్రకారం వసతులు ఉన్నాయా లేదా అనేది జిల్లా అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఇప్పటి వరకూ తనిఖీ చేయగా ఆయా హాస్టల్స్ లో ఏయే అంశాలను, సమస్యలను గుర్తించారని వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. హాస్టల్స్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, తాజా కూరగాయలు వండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి హాస్టల్ నుండి చెత్త తరలింపు జరగాలన్నారు. తప్పనిసరిగా డ్రై డే (శుక్రవారం) కార్యకలాపాలు అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరిచేయాలని అన్నారు. గతేడాది ఇబ్బందులు ఏర్పడిన ప్రాంతాలను సందర్శించాలని సూచించారు. హాస్టల్స్ లో ఫుడ్, వాటర్ సప్లై బాగుందా లేదా అనేది తప్పనిసరిగా అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల పరిధిలోని గ్రామాలలో వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వినతులను సమర్పించేందుకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందుకు తగిన ఏర్పాట్లను చేశారు. ప్రజావాణి దరఖాస్తు సమర్పించిన వారికి రిసిప్ట్ ను ఆలస్యం లేకుండా అందించేందుకు అదనపు సిబ్బందిని నియమించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సాఫీగా వినతులను సమర్పించే విధంగా సిబ్బందిని కేటాయించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు, పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.





# 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలి

**ఓపి కి వచ్చే పెషేంట్ లకు పరీక్షలు చేయండి**

**యూరియా అమ్మకాలు పక్కాగా ఉండాలి**

**కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని 24 గంటలు ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు . సోమవారం జనగామ మండలంలోని ఓబుల్ కేశవపూర్ లోని






పీహెచ్ సి ని కలెక్టర్ సందర్శించి ఏఎన్ సి రిజిస్ట్రేషన్స్, ఎన్సిడి పోర్టల్ అప్డేట్, చిన్న పిల్లల సీజనల్ వ్యాధులకు సంబందించిన మెడిసిన్స్ నిల్వలను పరిశీలించారు.అనంతరం వైద్య అధికారులతో మాట్లాడుతూనార్మల్ డెలివరీస్ ని ప్రోత్సహించాలని, ఓపి సేవలు పెంచాలని, టీబీ ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్, ఎక్స్ రే సేవలు అందించాలన్నారు. ఫీవర్ క్యాంప్స్ పెంచాలని, డెంగ్యు కేసులు నివారించాలని తెలిపారు. చిన్న పిల్లలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పీహెచ్సి ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా కలెక్టర్ మొక్కను నాటారు. జిల్లా లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరం గా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, ఎంపీడీఓ, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ నారాయణ హై స్కూల్లో మాక్ ఎలక్షన్



గణపురం, జూలై 28 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోనిశ్రీ నారాయణ హై స్కూల్లో సోమవారం మాక్ ఎలక్షన్స్ ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అనుగుణంగా శాంతియుతంగా నిర్వహించారు బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ జరగగా, ఉపాధ్యాయుల సమక్షంలో లెక్కింపు చేపట్టారు.ఈ ఎన్నికల ఫలితాల్లో, హెడ్ గర్ల్గా.సాయి సహస్ర, హెడ్ బాయ్గా అభిరామ్ విజయం సాధించారు. అలాగే ఎస్ పి ఎల్ గా ఎన్. వైష్ణవి, డి.ఎస్.పి.ఎల్ గా పి. నిశాంత్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శ్రీ నారాయణ హై స్కూల్ చైర్మన్ (శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల అధినేత) నాగనబోయిన రవి మాట్లాడుతూ,ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నియమశ్రద్ధ, బాధ్యతా భావం పెంపొందించడంలో తోడ్పడతాయని విజేతలు మిగిలిన విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ,ప్రిన్సిపాల్ శశిధర చారి, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ స్వప్న చారి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేత



వర్ధన్నపేట జూలై 28 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తీ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం మనబడి పిలుస్తుంది అనే కార్యక్రమానికి స్పందించిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మన ఊరు మన ఉమ్మడి ల్యాబర్తి గ్రామ పాఠశాల అభివృద్ధి కోసం బత్తిని సురేష్ సలహా మేరకు రూ.5000 రూపాయల నగదు పెయింట్ డబ్బాల కొరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుకి అందజేశారు ఇందులో అంబేద్కర్ యూత్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది. వారికి వారి కుటుంబీకులకు పాఠశాల ఉపాధ్యాయులు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## మోటార్ మెకానిక్ పరపతి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



వర్ధన్నపేట జూలై 28 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలంలోని మోటార్ మెకానిక్ పర్పస్ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం వర్ధన్నపేట కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్ధన్నపేట శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో జరిగిన మోటార్ మెకానిక్ పరపతి సంఘం మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నిక ఎన్నుకోవడం జరిగింది.1. అధ్యక్షులుగా గుడి మహేందర్ రెడ్డి , 2. ఉపాధ్యక్షులుగా భాను బాలాజీ , 3. ప్రధాన కార్యదర్శిగా కుక్కల సంపత్ , 4. కోశాధికారిగా రామగిరి ప్రశాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్ మెకానిక్ సభ్యులు రాజీడి వాసదేవరెడ్డి, రాకేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన బాదం ప్రవీణ్



వెంకటాపూర్ (రామప్ప) జూలై 28 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల నూతనంగా ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రేగ కళ్యాణి ని సోమవారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు అసోసియేషన్ సభ్యులు కళ్యాణికి పుష్ప గుచ్ఛం అందజేయడం తో పాటు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం కళ్యాణి తో బాదం ప్రవీణ్ మార్కెట్ కి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. తదనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేద సారంగం, మరియు మార్కెట్ సెక్రటరీ సోనియా గారులకి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గోవిందరావుపేట్ పిఎసిఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సహోదర రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మరియు జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లా గా కృషి చేయాలి




## న్యూట్రిషన్ కిట్.. మంచి పోషకాహారం

## క్షయ వ్యాధి గ్రస్థులకు ఉచిత

## న్యూట్రిషియాన్ కిట్ల పంపిణి చేసిన కలెక్టర్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: టీబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా సోమవారం ఐఎంఏ సహకారంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ క్షయ వ్యాధి రోగులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేపట్టింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరై 50 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం ప్రకారం ప్రతి లక్ష మంది జనాభా కి 204 మందికి క్షయ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని, మన జిల్లాలో క్రిందట సంవత్సరం 1051 మందిని క్షయ వ్యాధిగ్రస్తులుగా నమోదు అయ్యారన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 361 మందికి క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించారని 2025 సంవత్సరం నాటికి క్షయ వ్యాధి రహిత భారతదేశాన్ని చేయుటకు లక్ష్యంలో భాగంగా టీబి ముక్త్ భారత్ అభియాన్ క్రింద టీబి సోకే అవకాశం ఉన్న 1,20,000 మందికి గాను 64,261 మందికి క్షయ వ్యాధి పరీక్షలు, ఎక్స్ రే తదితర పరీక్షలు ద్వారా స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. అందులో 43 మందిని టీబీ వ్యాధిగ్రస్తులుగా గుర్తించడం జరిగిందన్నారు . క్షయ వ్యాధి చికిత్సకు మంచి మందులతో పాటు మంచి పోషకాహారం కూడా అవసరమని అన్నారు. న్యూట్రిషన్ కిట్ 8:53 ఇఖు, 28/7/2025 గ్చిట్చుఃజ్బిజూ ్క్ఘుటఃజ్ఞొజ్చిరుఘు ఖిఘుఢ్చిః ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులకు మంచి పోషకాహారం లభించి చికిత్సకు ఎంతో సహకారిగా ఉంటుందని తెలిపారు.అలాగే క్షయ




వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్పకుండా చికిత్స తీసుకున్నట్లయితే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు .లేని ఎడల చికిత్సకి లొంగని వ్యాధిగా మారుతుందని అప్పుడు ఈ చికిత్స ఇంకా పని చేయక రోగి ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. కార్యక్రమం లో డిఎంహెచ్వో మల్లిఖార్జున రావు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ, కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ లవ కుమార్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ శ్రీనివాస్, ప్రోగామ్ అధికారులు డాక్టర్ శ్యామ్, డాక్టర్ కమలహాసన్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించాలి



## ఐటిడిఏ అధికారులకు వినతి పత్రం

## ఇచ్చిన మండల కాంగ్రెస్ పార్టీనాయకులు

ఏటూరునాగారం. జులై 28.మేజర్ న్యూస్ సూర్య : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో సోమవారం రోజున ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, కలెక్టర్ కార్యాలయం ఇన్వార్డ్ లో అందజేసారు. అదేవిధంగా పిఓ అధికారి కి వినతిపత్రం అందిస్తూ గత కొంతకాలం ఇంటి స్థలాలు లేక గూడు లేని నిరుపేదలకు, గోదావరి పరివాహక ముంపు ప్రాంతాల ప్రజలకు కనీసం 150 మంది బాధితులకు కోడిపుంజుల అంగడి స్థలం వద్ద ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ మండల మహిళా అధ్యక్షురాలు కర్ల అరుణ, మాజీ సర్పంచ్ చేల వినయ్,మాజీ సర్పంచ్ పలక చిన్నన్న, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్, రవీందర్, అంబరికానీ మంగ,రాందాసు నర్సమ్మ, అంబరికాని బుచ్చమ్మ, సోమంధపు దేవమ్మ, గగ్గురి సమ్మక్క, సోమంధపు రమాదేవి, పనేం రమాదేవి, అంబరికాని ఆదిలక్ష్మి, అంకని సమ్మక్క మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టండి**

**వరద ముంపు, కట్టలు తెగే అవకాశం ఉన్న ప్రాంతాలలో ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ కె. శశాంక**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భారీ వర్షాలు, వరదల సంసిద్ధతపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్షా**




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో వర్షాకాలం నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించి భారీ వర్షాలు, వరదల సంసిద్ధత పై హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహేత్ బాజ్ పాయి లతో కలసి సాగునీటిపారుదల, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో భారీ వర్షాలు, వరదలు, కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలు, సంసిద్ధతపై సమీక్షించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి శశాంక సూచించారు. ముఖ్యంగా జిల్లాలో బ్యాక్ వాటర్ ఏరియాలలో ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతంతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ఇదివరకు జిల్లాలో, పలు ప్రాంతాల్లో కొందరు జలదిగ్బంధంలో చిక్కుకున్న సంఘటనలు నెలకొన్నాయని గుర్తు చేస్తూ, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపించేలా చూస్తామని, స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వర్షపు నీరు పెద్ద ఎత్తున నిలిచే ప్రాంతాల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. కాగా, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో 929 చెరువులు, కుంటలు ఉన్నాయని, ఇందులో యాభై శాతం నిండి ఉన్నాయన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అగ్నిమాపక, డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ఆపదమిత్ర వాలంటీర్లు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జిల్లాలో లోలైన్ కాజ్ వే లు లేవన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దోమలు పెరగకుండా యాంటీ లార్వా యాక్టివిటీస్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు డెంగ్యూ, ఇతర వ్యాధుల భారీన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ తో పాటు అగ్నిమాపక శాఖ, పోలీస్, మున్సిపల్ తదితర కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 9154252936, 1800 425 3424 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలను కూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగాఅదుపులోనే ఉందన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో గతంలో జరిగినవి పునరావృతం కాకుండా. ప్రణాళిక బద్దంగా గ్రేటర్ వరంగల్ నగరంలో అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సత్వర సహాయం కొరకుకంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్: 1800 425 1980 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు నగరంలోని ప్రధాన నాలాలు, కల్వర్టుల వద్ద చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డిఆర్ ఎఫ్ , క్విక్ రెస్పాన్స్ టీమ్ లను నియమించి వరద వల్ల ఎలాంటి నష్టం కలుగకుండా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అంతకుముందు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు సమీపం నుండి వరద నీరు వెళ్లుటకు నది నాలపై నిర్మించనున్న ప్రాంతాన్ని జిల్లా ప్రత్యేక అధికారి శశాంక సందర్శించి ఇంజనీరింగ్ అధికారుల నుండి వివరాలు తెలుసుకొని సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిసిపి షేక్ సలిమా, రెవెన్యూ, మునిసిపల్, పోలీస్, విద్యుత్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పసర సర్కిల్ ఇన్స్పెక్టర్ పత్తిపల్లి దయాకర్ ని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



గోవిందరావుపేట, జూలై 28 (మేజర్ న్యూస్ సూర్య): పసర నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించిన పసర సర్కిల్ ఇన్స్పెక్టర్ పత్తిపల్లి దయాకర్ ని సోమవారం గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి, దేపాక కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చాపల ఉమాదేవి, మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, రామచంద్రపు వెంకటేశ్వర రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గుండెబోయిన నాగలక్ష్మి, చొప్పదండి వసంత, గొంది కిరణ్, నద్దునూరి రతన్, రెడ్డి సంధ్య, పోరిక శాంత తదితర నాయకులు పాల్గొన్నారు.



## కెయంటిపి ని సందర్శించిన ఐఏఎస్ శశాంక్

**పార్క్ లో జరుగుతున్న వరద కాలువ పనుల పై ఆరా**



గీసుగొండ జులై 28 మేజర్ న్యూస్ (సూర్య) గీసుకొండ మండలం శాయంపేట హవేలీ వద్ద ఉన్న కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి,ఐఏఎస్ శశాంక్ సందర్శించారు. ఈ సందర్భంగా పార్కు ఆవరణలో నది నాలా ల్యాండ్(వరద కాలువ)పనులను పరిశీలించారు.కార్యక్రమంలో ఏఈ సునీత,జెడ్ ఎం స్వామి నాయక్,వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ రియాజుద్దీన్,ఆర్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**భూపాలపల్లి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**అర్హులందరికీ విడుతల వారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరి**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు**

**శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జిఎస్ఆర్**



టేకుమట్ల జూలై 28 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ హాయంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ మహిళ సాధికారితే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, లేక సంక్షేమ పథకాలు మహిళల పేరిట మంజూరు చేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 10 లక్షల రూపాయలతో పాఠశాలలో మౌలిక వసతులకు శంకుస్థాపన, కలికోటపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, గర్మిళ్లపల్లిలో, వెలిశాల,



రామకృష్ణాపూర్ (వి) పెద్దంపల్లి, దుబ్యాల, గరిమిళ్ళపల్లి, కాల్వపల్లి, గిద్ద ముత్తారం గ్రామాలకు 151 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పాత్రలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అర్హులైన పేద ప్రజలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చేస్తున్నారని, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. గరిమెళ్ళపల్లి గ్రామంలో రాబోయే రోజుల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో గర్మిళ్లపల్లి మహిళలు అత్యధికంగా అభివృద్ధి చెందే విధంగా సోలార్ పవర్ ప్లాంట్ పనిచేస్తుందని, కాలేశ్వరం పంపు ఆన్ చేయకపోతే బి ఆర్ఎస్ నేతలు నిరాహార దీక్షలు చేస్తామన్నడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందిస్తుంటే చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈ తంతు అంతా దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఉందని, గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీకి గుండు సున్నా వేశారని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద గుండు సున్న వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి లోకి లాల్, టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి, ఎంపీడీవో జి సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కనుమరుగుల సంపత్, నల్లబెల్లి విజేందర్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్, బండ రఘూత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ సోరుపాక స్వరూప సదానందం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, దొంతుల రమేష్, దాసారపు కుమారస్వామి, మద్దెల కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణిని ఘనంగా సన్మానించిన రైస్ మిల్లర్ అసోసియేషన్

ములుగు, సూర్యప్రతినిధి జూలై 28 (మేజర్ న్యూస్): ఇటీవల నూతనంగా ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రేగ కళ్యాణిని సోమవారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు అసోసియేషన్ సభ్యులు కళ్యాణికి పుష్ప గుచ్ఛం అందజేయడంతో పాటు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కళ్యాణితో బాదం ప్రవీణ్ మార్కెట్ కి సంబందించిన అంశాలలపై చర్చించారు. తదనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేద సారంగం, మార్కెట్ సెక్రటరీ సోనియా లను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట్ పిఏసిఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సహోదర రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ ణ రావు

చిట్యాల జులై 28, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రుల సహకారంతో భూపాలపల్లి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తానని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని చల్లగరిగ, కాల్వపల్లి, గిద్దె ముత్తారం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. మండలం చల్లగరిగ, కాల్వపల్లి, గిద్దె ముత్తారం గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. చల్లగరిగ గ్రామంలో జెన్ కో సీఎస్ ఆర్ నిధులు రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కాల్వపల్లి, గిద్దెముత్తారం గ్రామాల లో 151 ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. చల్లగరిగ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందిస్తుంటే చూసి ఓర్వ లేకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద గుండు సున్నా వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మండల నాయకులు ముఖిరాల మధు వంశీకృష్ణ, పులి తిరుపతిరెడ్డి, తడక కుమార్, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం కల్పించాలి




### జియం ఆఫీస్ ముందు ఏఐఎస్ఎఫ్ ధర్నా

### సింగరేణి పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 28 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం కల్పించాలని జి.ఎం కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ సింగరేణి పాఠశాల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు సింగరేణి స్కూల్ విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం కల్పించడంలో సింగరేణి అధికారులు విఫలం చెందారన్నారు. ఇప్పటి వరకు స్కూల్ వ్యాన్ టెండర్లను పిలవకపోవడం వల్ల ఆలస్యం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం లేక దూర ప్రాంతాల నుండి నడుచుకుంటూ రావడం, ప్రైవేటు ఆటోలో డబ్బులు పెట్టుకొని ఇబ్బందులు ఎదుర్కొంటూ రావడం జరుగుతుందన్నారు. ప్రైవేటు వాహనాల్లో స్కూలుకు వస్తున్న విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సింగరేణి పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని అవి వెంటనే పరిష్కరించాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊకోమని హెచ్చరించారు. వెంటనే సింగరేణి యాజమాన్యం స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్ ఓ టు జి ఎం కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దొంతరబోయిన అజయ్ మేడి శేఖర్ జంపాల పవన్ శ్రీకాంత్ నవీన్ అక్షిత వైష్ణవి అనూష నికిత సింగరేణి స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ తొలి సోమవారం పూజలు

### భక్తులతో కిక్కిరిసిన ఆలయం

### స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

### భవాని అమ్మవారికి తాంబూలాలు సమర్పించిన మహిళలు



గణపురం రూరల్ జూలై 28 మేజర్ న్యూస్ సూర్య: శ్రావణ మాస మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు తాంబూలాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.



# పాఠశాలకు జాతీయ నాయకుల సామాజిక వేత్తల చిత్ర పటాలు బహూకరణ



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 28.**
బయ్యారం మండలం,నర్సతండా గ్రామంలో విల్ ల్ పవర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నాయకుల సామాజిక వేత్తల చిత్రపటాలను బహుకరించడం జరిగింది.విల్ పవర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మంగునాథ్ రాథోడ్ పిల్లలను ఉద్దేశించి,మాట్లాడుతూ... పిల్లలు బాగా చదివి ప్రయోజకులు అవ్వాలని, జీవితంలో ఎంత పెద్ద స్థాయికి ఎదిగిన ఒదిగి ఉండాలని, జన్మనిచ్చిన అమ్మ నాన్నలను, మరియు విద్య నేర్పిన గురువులను ఎప్పటికీ మరవకూడదని సందేశాన్ని ఇచ్చారు. ఉపాధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ.... మాకు చిన్నప్పుడు మీలాగా చెప్పే గురువులు లేరని, పిల్లలు మీరు చాలా అదృష్టవంతులు మీకు చాలా బాగా చెప్పే ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయులను మీరు చాలా చక్కగా వినియోగించుకోవాలి తెలియజేశారు. కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ... మీరు బాగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, మా అసోసియేషన్ తరఫున సహాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భావ్ సింగ్, అరుణ్ కుమార్ అంగన్వాడి మేడమ్ సుమిత్ర, అశ వర్కర్ కాంతి, గ్రామ కార్యదర్శి శాంత కుమారి, గ్రామ సిబ్బంది హరి పవన్, విల్ పవర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మంగునాథ్ రాథోడ్ , గణేష్,సురేష్, సాయి కుమార్ , శ్రీకాంత్, నరేష్, విజయ్, సుమన్, మంగిలాల్, రాజ్ కుమార్, సాయి నెహ్రూ అతిధులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్

**-ముఖ్య అతిథిగా ఉద్యానవన పరిశోధనా కేంద్ర సైంటిస్ట్ డాక్టర్ ప్రశాంత్.**
**-శుభాకాంక్షలు తెలిపిన శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్.**



**మహబూబాబాద్, బయ్యారం.మేజర్ న్యూస్ సూర్య జులై 28.**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతినెలా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ ను ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా మల్యాల ఉద్యానవన పరిశోధనా సైంటిస్ట్ డాక్టర్ ప్రశాంత్ మొక్కలు నాటి ప్రకృతిలో చెట్ల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి మానవాళిని రక్షించే ప్రక్రియ మొక్కలు నాటడం పై ఇచ్చే అవగాహన ఎంతో అభినందనీయం అన్నారు.గ్రీన్ ఇండియా మిషన్ పై జరిగిన డ్రాయింగ్, వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించే విధంగా నీటిని వృధా చేయకుండటం, చెట్లను నరకకుండటం ,చెత్తకుండీలను వాడటం, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ తదితర అంశాలపై పూర్తిస్థాయి అవగాహనను పాఠశాలలో ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులను ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీ విద్య ప్రత్యేకంగా అభినందించారు. అలాగే స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి, గౌతమి తదితరులు అభినందించారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మదార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం , ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహనాజ్, టెన్త్ ఇంచార్జి మురళి ,ఏవో సుధాకర్, యాకయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

## -సూరం సుధాకర్ రెడ్డి



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 28.**
జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బయ్యారం మండల కాంగ్రెస్ నాయ కులు సూరం సుధాకర్ రెడ్డి కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జైపాల్ రెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు.దేశం మొత్తం మీద నిజాయితీగా పని చేసిన వ్యక్తి అని ఆయనను తెలంగాణ ప్రజలు మరువరని చెప్పుకొచ్చారు.ఉత్తమ పార్లమెంటరీ అవార్డు గ్రహీత అయిన జైపాల్ రెడ్డి సేవలను ఈ సందర్భంగా అయన గుర్తు చేసుకున్నారు.తెలంగాణ నుంచి దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి బలమైన ముద్ర వేశారని చెప్పారు.ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును అందుకుని ఈ ప్రాంతానికే గౌరవం తీసుకొచ్చారని చెప్పారు. తెలంగాణ నుంచి గొప్పగా రాణించిన స్వర్గీయ పీవీ నరసింహారావు తర్వాత జైపాల్ రెడ్డి చట్ట సభల్లో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్ర విస్మరించలేనిదని..వారు లేకపోతే తెలంగాణ వచ్చి ఉండేది కాదని అన్నారు. ఆయన సమయస్ఫూర్తి, అనుభవం, ఉభయ సభల్లో బిల్లును ఆమోదింప జేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించిందని అన్నారు. రాజ్యసభలో సవరణలు ప్రతిపాదించినప్పుడు గానీ, కేంద్ర కేబినేట్‌లో గానీ జైపాల్ రెడ్డి చూపించిన చొరవ మరువలేనిదని చెప్పారు.

# 30 కిలోల గంజాయి పట్టివేత.

## గంజాయి కేసులో నిందితుడి అరెస్ట్

**హసన్పర్తి, జులై 28, మేజర్ న్యూస్ (సూర్య).**
గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని సోమవారం హసన్పర్తి పోలీసులు అరెస్టు చేశారు. కాజీపేట ఏసిపి పి. ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సా రాష్ట్రం ఖర్చు బడి గ్రామానికి చెందిన ఆశిష్ కుమార్ నాయక్ అలియాస్ లిప్పు నాయక్ గంజాయి వ్యాపారం చేస్తుండేవాడు. సోమవారం ఉదయం హసన్పర్తి సబ్ ఇన్స్పెక్టర్ డి. దేవేందర్ తన సిబ్బందితో ఎల్లాపూర్ గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్నాడు. హసన్పర్తి రోడ్ రైల్వే స్టేషన్ కు వెళ్ళు దారిలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా రెండు లగేజీ బ్యాగులతో వెళుతూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అనుమానం వచ్చిన పోలీసులు అతన్ని పట్టుకొని విచారించగా సులువుగా డబ్బులు సంపాదించుకోవడం కోసం గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఆరు సంవత్సరాల క్రితం చాంది పుట్టుకు చెందిన జమీర్తో పరిచయం ఏర్పడి అతని దగ్గర గంజాయిని స్వీకరించి అమ్ముతుండేవారు. అదే క్రమంలో 30 కిలోల గంజాయిని 15 ప్యాకెట్లు సీలు చేసి రెండు బ్యాగుల్లో సర్దుకొని ఇచ్చాపురం రైల్వే స్టేషన్ నుండి కోణార్క్ రైలు ఎక్కి వరంగల్ కు చేరుకున్నాడు. ఈ క్రమంలో రైల్వే పోలీసులు తనిఖీలు చేస్తుండగా గమనించి వరంగల్ లోనే శనివారం రోజు దిగిపోయాడు. పోలీసుల కళ్ళుగప్పి చుట్టుపక్కల ఏరియాలో తిరుగుతూ సోమవారం ఎల్లాపూర్ రైల్వే స్టేషన్లో రైలు ఎక్కి మహారాష్ట్రకు వెళ్లడానికి నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో పోలీసుల అనుమానం వచ్చి అతని పట్టుకున్నారు. పట్టుబడ్డ గంజాయి రూ. 10 లక్షలు విలువ ఉంటుందని ఏసిపి తెలిపారు. గంజాయి స్మగ్లర్ను పట్టుకున్న సబ్ ఇన్స్పెక్టర్ దేవేందర్ ను పోలీస్ సిబ్బందిని ఏ సి పి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వట్టె చేరాలు, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్,పి.విజయ్




**ఇనుగుర్తి జులై 28 మేజర్ న్యూస్ (సూర్య):**
పొలం బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ విజయ్ విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియపరచడానికి రైతులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మరియు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని అన్నారు.ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు సంబంధిత లైన్మెన్ లేదా ఏఈకి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించాలని తెలిపారు. ఇనుగుర్తి సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాజు, లైన్ ఇన్స్పెక్టర్ బోడ శ్రీను, లైన్మెన్ యశ్వంత్,శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ వేణు,నవీన్,విద్యుత్ సిబ్బందితో పాటు మండలంలోని రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు శివ సాయి కాలనీవాసుల విజ్ఞప్తి.

**హసన్పర్తి, జులై 28, మేజర్ న్యూస్ (సూర్య).**



నగర పరిధిలోని 66వ డివిజన్ శివసాయి కాలనీకి చెందిన కాలనీవాసులు సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజును కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివ సాయి కాలనీ లో 35 సంవత్సరాల నుంచి సమస్యలు నెలకొన్నాయని, డ్రైనేజీ లేక రోడ్లపైకి నీళ్లు వస్తున్నట్లు, వీధి దీపాలు వెలగడం లేదని, మిషన్ భగీరథ నీటి సరఫరా సరిగా పంపింగ్ చేయడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న స్పందించలేదని శివ సాయి కాలనీ అధ్యక్షుడు ఆడిదాల సంపత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి కాలనీ సమస్యలు తీర్చాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి శివ సాయి కాలనీలో నెలకొన్న సమస్యలను తీరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ సాయి కాలనీ ప్రధాన కార్యదర్శి ఉప్పుల సురేందర్, కోశాధికారి బొక్క కిషన్ కుమార్, సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బిఆర్ఎస్ వైపే ఉన్నాయి




## మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి జులై 28 మేజర్ న్యూస్ (సూర్య)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారని, తెలంగాణలో ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయమని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం కొడకండ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన కొడకండ్ల మండల ఇంచార్జ్ బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ 01, ఎంపీటీసీ 02 క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారని, రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుందని, సరైన పాలన లేదని, కేసిఆర్ దూరదృష్టితో రైతులు సుభిక్షంగా ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయని, పార్టీ క్యాడర్, యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలని, నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని, ప్రజలు, నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారని, ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ జీసీసీ చైర్మెన్ దారావత్ మోహన్ గాంధీ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, మండల రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ దీకొండ వెంకటేశ్వరరావు, కొడకండ్ల సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమ రాములు,కొడకండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు పస్రం వెంకటనారాయణ,మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్ గౌడ్, జక్కుల ప్రభాకర్ విజయమ్మ,ఎండి.ఆసిఫ్, ఎండి.షన్న, తాళ్ల శోభన్, తండ ఉపేందర్,కుంచెం హరీష్,రణధీర్ పార్టీ కొడకండ్ల మండల బిఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన సుధాకర్ రెడ్డి

**తరిగొప్పుల జులై 28 మేజర్ న్యూస్ సూర్య**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తరిగొప్పుల మండలంలో ఇంటి నిర్మాణం కోసం ఇసుక మరియు మొరంకు తిప్పలు తప్పడం లేదు లబ్ధిదారులు సంబంధిత అధికారుల చుట్టూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా అధికారుల స్పందించడం లేదు గృహ నిర్మాణం చేయాలంటే ఇసుక,మరియు మొరం తప్పనిసరి, అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన అనుమతులు ఇవ్వడం లేదంటూ ఇట్టి విషయాన్ని మండలంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులైన అర్జుల సుధాకర్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి సోమవారం రోజున జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కు కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో తరిగొప్పుల మండలంలోని లబ్ధిదారులు పడుతున్న అవస్థల గురించి కలెక్టర్ గారికి వివరించగా వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వారికి అనుమతులు ఇవ్వాలని దగ్గరలో ఉన్న సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట లో ఇసుక తీసుకువచ్చి ఇంటి నిర్మాణం చేసుకోవాలని వారు సూచించారని సుధాకర్ రెడ్డి తెలిపారు తమ సమస్యను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసినందుకు తరిగొప్పుల మండల వాసులు సుధాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టు భర్తీకి ఇంటర్వ్యూ...

**కేసముద్రం, జూలై 28:**
విద్యాశాఖ మార్గ దర్శకాలను అనుసరించి, 2025-26 విద్యా సంవత్సరమునకు గాను కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 1వ, తేదీన గెస్ట్ లెక్చరర్ బోటనీ పోస్టు భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహించ నున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ లోపు కళాశాలలో నమోదు చేసుకోవాలని, ఆగస్టు 1వ తేదీన ఉదయం 10.00 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని తెలిపారు.పీ.హెచ్డీ నెట్,సెట్ ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వ బడునని,లేనిచో పీజీ లేదా తత్సమాన అర్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులని, అభ్యర్థులు తమ వెంట విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ ప్రతులు తీసుకు రావాలని,వివరాలకు సెల్ నెంబర్ 7780701084 ను సంప్రదించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు తెలిపారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి..

## ఎంఈఓ కాలేరు యాదగిరి..

## ట్రిపుల్ ఐటి లో సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం..

**కేసముద్రం, జూలై 28:**

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య నభ్యసించాలని పెనుగొండ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ కాలేరు యాదగిరి అన్నారు.త్రిపుల్ ఐటీ బాసరలో సీట్లు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ విద్యార్థులు స్నేహ,చాంద్ సలాం లను వారి తల్లి దండ్రులను సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రధానోపాధ్యాయులు,ఉపా ధ్యాయులు ఘనంగా సత్కరించి అభినందిం చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వాలు అందించే అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని అన్నారు.మాజీ ఎంపీటీసీ వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందని దానికి ఉదాహరణ త్రిపుల్ ఐటీ బాసరలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదివే అవకాశం రావటం అని అన్నారు.పురప్రముఖులు కట్టయ్య, వీరస్వామిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నిపుణులైన,నిష్ణాతులు అయిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రజలందరూ తమ పిల్లను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య,భాస్కర్, గురునాధరావు, హుస్సేన్, వెంకటగిరి, భీముడు, శ్రీనివాస రావు, మల్లేశం, కిషన్, వీరేందర్,భాగ్యలక్ష్మి,విజయచందర్ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆగస్టు 2 న గూడూరులో జరిగే తెలంగాణ గిరిజన సమాఖ్య మహాసభను విజయవంతం చేయాలి

## గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రవీందర్ నాయక్



**గూడూరు జూలై 28 మేజర్ న్యూస్ (సూర్య ):**

తెలంగాణ గిరిజన సమాఖ్య టీజీఎస్ మహబూబాబాద్ జిల్లా మహాసభ ఆగస్టు రెండున గూడూరు మండల కేంద్రంలో జరుగుతుందని జయప్రదం చేయాలని కరపత్రాలను సోమవారం రోజున గూడూరు మండల కేంద్రంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రవీందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాలోతు రవీందర్ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం పోరాడుతామన్నారు గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి తండాలను ఆదివాసి గుడాలను అభివృద్ధి చేయాలని గిరిజనుల ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించి తండాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని చట్టసభల్లో గిరిజనులకు సీట్లు కేటాయించాలన్నారు ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆగస్టు రెండున గూడూరు మండల కేంద్రంలో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని మహాసభకు వందలాదిమందిగా హాజరై గిరిజనులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య నేతలు యాక్య నాయక్ బాలాజీ నాయక్ రాగం మల్లయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను మర్యాద పూర్వకంగా కలిసిన తరుణ్ నాయక్...

**కేసముద్రం, జూలై 28:**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సోమవారం కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాకొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో టార్గెట్ చేసి అర్ధరాత్రి ఇంటి పైకి దాడి చేసేందుకు వచ్చారని విషయాన్ని ఎమ్మెల్సీ కవితకు వివరించినట్లు తరుణ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ..ఎన్ని కేసులు పెట్టి బెదిరించిన భయపడద్దని,వచ్చేసారి మన ప్రభుత్వమే వస్తుందని అప్పుడు వడ్డీతో సహా రిటన్ గిఫ్ట్ మనం ఇద్దామని చెప్పినట్లు తెలిపారు.యువత రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని ఎమ్మెల్సీ కవిత సూచించినట్లు తరుణ్ నాయక్ తెలిపారు. 2028 లో మళ్లీ కెసిఆర్ ను ముఖ్య మంత్రిగా చూడడమే మన లక్ష్యం కావాలని ఎమ్మెల్సీ కవిత సూచించినట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం నిత్యం పనిచేసే యువతకు అవకాశం కల్పించి గెలిపించాలని ఎమ్మెల్సీ కవితను కోరినట్లు తరుణ్ నాయక్ పేర్కొన్నారు.

# చంటి స్వామి ఇల్లు భూమి పూజ ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న వాంకుడోత్ కొమ్మాలు నాయక్



**గూడూరు జూలై 28 మేజర్ న్యూస్ (సూర్య):**

సోమవారం రోజున జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి ఇల్లు భూమి పూజ ముగ్గు పోసే కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్, గూడూరు టౌన్ కార్యదర్శి సూర శ్రీను.మండల నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి. డాక్టర్ ఓర్సు రాజేందర్, తంగళ్ళపల్లి సునీల్,పేరాల సురేందర్,బుర్ర జోగయ్య. శివరాత్రి శ్రీను. పొన్నం వెంకన్న. హుస్సేన్, కోపగాని శ్రీను,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపు నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు బోడ రవివర్మ.డ్రైవర్ సాంబయ్య,కుంచపు సాంబయ్య. తంగళ్ళపల్లి కృష్ణ, నాగిల్లి వీరస్వామి. ఏదుల ముక్తేశ్వర్. మట్టేవాడ శ్రీను, దేవరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీలను బలోపేతం చేయడమే లక్ష్యం

## -జిల్లా ఇంచార్జి సుబ్బారావు మాదిగ

**పెద్దవంగర, జూలై 28, ( సూర్య న్యూస్)**

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి ముమ్మడిపుడి సుబ్బారావు మాదిగ అన్నారు.జాతిని చైతన్య వంతులను చేయుటకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో సుబ్బారావు మాట్లాడుతూ గతంలో ఎమ్మార్పీఎస్ లో పనిచేసినటువంటి వ్యక్తులను నేటి నుండి ఎమ్మార్పీఎస్ నుండి పూర్తిగా తొలగిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిని పూర్తిగా బలోపేతం చేయాలని, రానున్న రోజుల్లో రాజ్యాధికారం సాధించడమే ధ్యేయంగా ప్రతి మాదిగ బిడ్డ పనిచేయాలని కోరారు. మంద కృష్ణ చేసిన పోరాటాల ఫలితమే ఏబీసీడీ వర్గీకరణ, అంబులెన్సు, ఆరోగ్యశ్రీ పథకాలని గుర్తు చేసారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ పెద్దవంగర మండల ఇంచార్జిగా కొత్తపెల్లి మధు మాదిగ, కో ఇంచార్జిలుగా చిలుక సిద్ధు మాదిగ, జలగం నాగరాజు మాదిగ, ఎంఎస్పి మండల ఇంచార్జిగా జలగం శ్రీనివాస్ మాదిగలు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నాయకుడు ఈదురు సైదులు మాదిగ, సీనియర్ నాయకులు జలగం జంపయ్య మాదిగ, చిలుక బిక్షపతి మాదిగ, దంతాలపల్లి ఉపేందర్ మాదిగ, చింతల ఐలయ్య మాదిగ, చిలుక వెంకన్న మాదిగ, చిలుక సైదులు మాదిగ, చిలుక శ్యామ్ మాదిగ తదితర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు వాతావరణ ఆధారిత

# వ్యవసాయ జాగ్రత్తలు పాటించాలి

### మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్



**గూడూరు జూలై 28 మేజర్ న్యూస్ (సూర్య):**
రైతులు వాతావరణ ఆధారిత వ్యవసాయ జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు సోమవారం రోజున మండలంలోని రైతులకు పంటలు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ రైతులు భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పాలం నుండి మురుగు నీటిని వీలైనంత వరకూ త్వరగా పాలం నుండి తీసివేయాలని రానున్న రెండు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంటల పొలాల్లో పురుగు కలుపు మందుల పిచికారీ, పై పాటు ఎరువులను అంధించటం పంట పెట్టుకోవడం తాత్కాలికంగా వాయిదా వేయాలని భారీ వర్షాల సూచన ఉన్నందున రైతులు మురుగు నీటినీ కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. ఉరుములు మెరుపులతో కూడిన అధిక వర్ష సూచనలు ఉన్నందున రైతులు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండాలని వర్షం పడే సమయంలో రైతులు చెట్ల కింద నిల్చో వద్దని మేకలు గొర్రెలు పశువులను కూడా చెట్ల కింద ఉంచకూడదని ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకున్న రైతులు పచ్చిరొట్టు పంటలను భూమిలో కలియదున్ని దమ్ము చేసుకోవడం ప్రారంభించుకోవాలని దుమ్ము చేసుకున్న సమయంలో ఒక 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ వేసినట్టయితే అది తొందరగా కుల్లడానికి అవకాశం ఉంటుంది కావున రైతు సోదరులు గమనించాలని వరిజినీటి ముంపు గురి అయిన నారు మడులు వరి పొలాలు నుండి మురుగు నీటిని వెంటనే తీసి వేసుకోవాలని వర్షాలు తగ్గిన తరువాత, ఇప్పటివరకు నారు వేసుకొని రైతాంగం ఇప్పుడు కురిసిన వర్షాలను సద్విని వినియోగం చేసుకొని పొలాలను దమ్ము చేసి నేరుగా వరి వెదజల్లే పద్ధతిలో గాని లేదా డ్రం సీడర్ ద్వారా వరి పంటను నేరుగా విత్తె పద్ధతిలో వరిని వేయవలెను. దీని ద్వారా 10 నుంచి 15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుంది అంతేకాకుండా 12 కిలో విత్తనం ఎకరానికి సరిపోతుందని నేరుగా విత్తె పద్ధతిలో స్వల్ప కాలిక సన్నగింజ రకాలను (120-125 రోజులు) ఎంచుకోవాలని ప్రత్తిజి ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడ తెగులు తేలికగా ఆశించవచ్చని వర్షాలు తగ్గిన తరువాత వడ తెగులు సోకిన మొక్కల మొద్దల్ల దగ్గర 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వారం వ్యవధిలో రెండుసార్లు మొక్కల మొదాళ్ళ చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె ఒక కిలో ఎకరానికి లేదా 500 ఎమ్మెల్ నానో యూరియా ఎకరానికి 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే తగిన ఫలితం ఉంటుందని ఆయన అన్నారు



## శ్రీ సోమేశ్వర ఆలయంలో శ్రావణమాసం తొలి సోమవారం పూజలు



**పాలకుర్తి జూలై 28 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం తొలి సోమవారం పూజలు ఘనంగా జరిగాయి. గణపతి పూజ,ఏకాదశ రుద్రాభిషేకంతో స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న శర్మ, రమేష్ శర్మ, దేవగిరి అనిల్ శర్మ , మత్తగజం నాగరాజు, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## కవి, కళాకారుడు మాన్యపు బుజేందర్ కు ఘన సన్మానం..



**పాలకుర్తి జూలై 28 మేజర్ న్యూస్ (సూర్య)**
తెలుగు సారస్వత పరిషత్,తెలంగాణ పోలీస్ శాఖ, జ్యోతి జాతీయ దినపత్రికల ఆధ్వర్యంలో పోలీస్ అధికారుల మెస్ మాసబ్ ట్యాంక్ హైదరాబాదులో పోలీసులు- సామాజిక బాధ్యత అనే అంశంతో నిర్వహించిన కవి సమ్మేళనంలో జనగామ జిల్లా, పాలకుర్తి మండలం, బమ్మెర గ్రామానికి చెందిన సామాజిక కవి,కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు బుజందర్ పాల్గొని కవితా గానం చేయగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఐ జి పి ఎం రమేష్ రెడ్డి , సీఈవో జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక నాంపల్లి వెంకట సాయి, తెలుగు సారస్వతా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ ఎస్పీ కారం శంకర్, తదితర పెద్దల చేతుల మీదుగా మెమెంటో,సర్టిఫికెట్ తో ఘనంగా సన్మానించి బుజేందర్ ను అభినందించారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 మంది కవులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.జనగామ జిల్లాకు చెందిన కవులు కళాకారులు సాహితీవేత్తలు బమ్మెర గ్రామ ప్రజలు బుజేందర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీ ఎస్ మోడల్ స్కూల్, హాస్టల్ ను తనిఖీ చేసిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి..

**కేసముద్రం, జూలై 28:**
కేసముద్రం మండలం, కల్వల గ్రామంలోని టీ ఎస్ మోడల్ స్కూల్, హాస్టల్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తొలుత మోడల్ స్కూల్ లో మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థుల నుండి మెనూ,భోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మార్కెట్ చైర్మన్ భోజనం చేశారు. ఈ సందర్భంగా



విద్యార్థులు తమ సమస్యలను మార్కెట్ చైర్మన్ దృష్టికి తీసుకు రాగా స్పందించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..త్వరలో విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటు లోకి తీసుకు వస్తానని, బోజనశాల షెడ్డు సైతం ఏర్పాటు చేస్తాననిహామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, విద్యార్థులను ఉన్నతులు గా తీర్చి దిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పరిమి నవీన్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బండారి దయాకర్,ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## టీఎంజేఏ తొర్రూర్ డివిజన్ అధ్యక్షులుగా చదల యాకాంతం



**నెల్లికుదురు జూలై 28 మేజర్ న్యూస్ (సూర్య)**

తెలంగాణ మాల జర్నలిస్టు అసోసియేషన్ తొర్రూర్ డివిజన్ అధ్యక్షులుగా



మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన వీడియో జర్న లిస్టు (మానుకోట టైమ్స్ డిజి టల్ న్యూస్ ఛానల్)లో పని చేస్తున్న చదల యాకా ంతంను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఆ అసోసి యేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్, బేతమల్ల సహదేవ్ తెలిపారు. ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో యాకాంతం ను డివిజన్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా యాకాంతం మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల హక్కుల కోసం,టీఎంజే అసోసియేషన్ బలోపేతం కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్,బేతమల్ల సహదేవ్,గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో పాటు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇనుగుర్తి మండల తాహసిల్దారుగా టి.తరంగిణి

**ఇనుగుర్తి, జూలై 28, మేజర్ న్యూస్ (సూర్య):**

ఇనుగుర్తి మండలానికి పూర్తి అదనపు బాధ్యతల తాహసిల్దారుగా టి.తరంగిణి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నెల్లికుదురు మండల డిప్యూటీ తాహసిల్దారుగా విధులు నిర్వహించిన ఈమెను ఇనుగుర్తి మండలానికి డిప్యూటీ తాహసిల్దారుగా నియమించడంతో పాటు మండల తాహసిల్దారుగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇనుగుర్తి మండల డిప్యూటీ తాహసిల్దార్ గా విధులు నిర్వహించిన తోట శ్రీనాథ్ ను నెల్లికుదురు మండల డిప్యూటీ తాహసిల్దారుగా బదిలీ చేశారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**కొత్తగూడ జులై 28 (మేజర్ న్యూస్ (సూర్య)**

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ సోమవారం రోజున మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా గూడూరు సిఐ సూర్య ప్రకాష్,కొత్తగూడ ఇంచార్జి ఎస్ఐ రవి కుమార్, స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ సారయ్య, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రుణ ధీర్ లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు సమాజం పట్ల బాధ్యతయుతంగా ఉండాలని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సమస్యల పరిస్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బానోత్ లక్ష్మణ్ నాయక్, కో కన్వీనర్ మహేందర్, టి డబ్ల్యు జే ఏ రాష్ట్ర నాయకులు తాటి సుదర్శన్, మురళి,జిల్లా నాయకులు వాసం వెంకటేష్,గట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి,వరి పంట సాగులో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలి

### -మండల వ్యవసాయ అధికారి పి వాహిని



**దంతాలపల్లి జులై 28( సూర్య న్యూస్):**

మండలంలోని కుమ్మరి కుంట్ల మరియు గున్నేపల్లి రెవెన్యూ గ్రామ శివారులలో పత్తి మరియు వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి(ఏఓ) పి వాహిని.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,వరి నార్లు వేస్తున్న సమయంలో,నారు కట్టలు కట్టి,నారు వేసే ముందు నారు కొనలను సుమారు ఒక ఇంచు వరకు తుంచి వేయడం వలన ముగి పురుగు గుడ్ల దశ నాశనం అయ్యే అవకాశం ఉంటుందని సూచించారు.అలాగే, వరి నాటిన మూడు నుంచి ఐదు రోజుల్లోపు పెట్టిలక్లోర్ 50 శాతం ఈ సి ఐదు వదల ఎం ఎల్ గడ్డి మందును వాడుకోవాలని సూచించారు.పత్తి పంటలో పెనుబంక, మసీపేను మరియు ఇతర రసం పీల్చే పురుగుల నివారణకు అసెటామాప్రైడ్ 20 శాతం ఎస్ పి లేదా ఫిప్రోనిల్ ఐదు శాతం ఎస్సి వాడుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు. వాడుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మురహరి దీలక్షిత్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు టై, బెల్టులు అందజేసిన పాలడుగు ప్రవీణ్ కుమార్

**దేవరుప్పుల జూలై 28 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామ హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులు అందజేసిన దాత పాలడుగు ప్రవీణ్ కుమార్. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కళావతి పాల్గొని ప్రభుత్వ పాఠశాలలను స్థానికంగా ఉండే మనమే కాపాడుకోవాలని పూర్వ విద్యార్థులు స్థానికులు సహాయ సహకారాలు ఉంటే మనబడి ప్రైవేట్ స్కూళ్ల కంటే ఎక్కువ మెరుగుపరచుకొని విద్యాబోధన మెరుగుతో పిల్లల భవితకు తోడ్పడుతామని అన్నారు. టై, బెల్టులు అందజేసిన దాత పాలడుగు ప్రవీణ్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలిపి వారి సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజయ్య బాస్కుల విద్యార్థుల తల్లిదండ్రులను గౌరవంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. పాలడుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మా గ్రామ పాఠశాలలో మా పిల్లలను చదివించి వారి భవితకు తోడ్పడేలా మా పాఠశాలను మేమే మెరుగు పరచుకుంటామని, పాఠశాలకు ప్రోజెక్టర్ ను త్వరలో అందజేస్తానని, తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు అంజయ్య, అంగన్వాడీ టీచర్ శ్రీలత, ప్రవీణ్ నవనీత, శ్రీలత, రమ్య, రొడ్డ రేణుక పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికంగా డాక్టర్స్ 24 గం అందుబాటులో ఉండాలి

## పి వై ఎల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపేల్లి ప్రభాకర్



**కొత్తగూడ జూలై 28 (మేజర్ న్యూస్ (సూర్య)**

వర్ష కాలం సీజన్ ప్రారంభం అయిందున ఆదివాసి ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన కొత్తగూడ మండల వ్యాప్తంగా ఉన్న మారుమూల గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి సీజనల్ వ్యాధులను అరికట్టాలని అదేవిధంగా స్థానికంగా డాక్టర్లు 24 గం అందుబాటులో ఉండాలనిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ మురళీధర్ కువినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగ సమస్యలు పరిష్కారం చేయడం లో పూర్తిగా విఫలంఅయింది అని, వర్షాకాలం సీజన్లో టైపాయిడ్, మలేరియా, డెంగీలాంటి విషజ్వరాలు వస్తున్నాయి అని, వ్యవసాయ పనులు ప్రారంభం అయింది అని పాములు, తెలు విష సర్పాల తో ప్రమాదం పొంచి ఉన్నది అని, వాక్సిన్ అందుబాటులోఉంచాలని దోమతేరలు పంపిణి చేయాలనీ, గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలని లేని యడల జిల్లా వైద్య కార్యాలయంముందు ఆందోళన చేస్తామని, వారు అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు శ్రీశైలం, పి వై ఎల్ నాయకులు కాసర్ల లక్ష్మయ్య, భూక్య పూర్ణ చందర్, భూక్య రామ్ సింగ్, సువర్ణపాక బాబి, జోగ వినేష్, గణేష్,తదితరులుపాల్గొన్నారు

# ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్

**పాలకుర్తి ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకూ మమ్మల్ని ఏమీ చేయలేరు**

**సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై పార్టీ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలి**

**చిన్నమదూర్ ఎంపీటీసీ పరిధి క్లస్టర్ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**



**దేవరుప్పుల జూలై 28 మేజర్ న్యూస్ (సూర్య):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ ఎంపీటీసీ క్లస్టర్ పరిధి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం 18 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కాంగ్రెస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పాలకుర్తి కంచుకోటగా నిలపాలని అభ్యర్థించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై పార్టీ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రజా వ్యతిరేకతతో ఓడిపోయిన బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం శోచనీయమన్నారు. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. పాలకుర్తి ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకూ మమ్మల్ని ఎవరు ఏమీ చేయలేరన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చిన్నమడూర్ ఎంపీటీసీ క్లస్టర్ పరిదిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ ఎస్సీ,ఎస్టీ, బీసి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ మహ్మద్ గులాం రసూల్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్ ఓడపల్లి రవి అందే యాకయ్య రాంచందర్ నాయక్ లీనారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగ దశరథ పార్టీ ముఖ్య నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా నగర మేయర్ గుండు సుధారాణి జన్మదిన వేడుకలు



**శాయంపేట, జూలై 28, మేజర్ న్యూస్ సూర్య :**

మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో వరంగల్ నగర మేయర్,అఖిల భారత పద్మశాలి సంఘం సభ్యురాలు గుండు సుధారాణి జన్మదిన వేడుకలు యువజన సంఘం మండల అధ్యక్షుడు బాసని సాయి తేజ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లను పంపించేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘ జిల్లా కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, బాసని బాలకృష్ణ,మండల ఉపాధ్యక్షులు చిందం రవి, నాయకుడులు తుమ్మ ప్రభాకర్, బూర లక్ష్మీనారాయణ, మామిడి సుదర్శన్,కందగట్ల సంతోష్, వంగరి సుధాకర్, గొట్టిముక్కుల రాజు,రంగు యాదగిరి, బూర సంతోష్, గ్రామ పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

# డోర్నకల్ భాజాపాలోకి యువనాయకుడి రాక

**రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలో ఈ నెల 30న చేరిక**

**నూతన ఉత్సహంలో డోర్నకల్ భాజాపా**

**డోర్నకల్ జూలై 28: మేజర్ న్యూస్ (సూర్య)**

డోర్నకల్ నియోజకవర్గం భాజాపా టీం మరింత బలోపేతం కానుంది ఇప్పటికే పలువురు నాయకులు భాజాపా లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.ఇక్కడి నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు సంసిద్ధులౌతున్నారు. ఈ క్రమంలో డోర్నకల్ మండలంలోని చాంప్లతండా గ్రామపంచాయతీ శివారు ధరావత్ తండా చెందిన ధరావత్ నరేష్ నాయక్ భాజాపాలో చేరేందుకు ముందుకు వస్తున్నారు.హిందుత్వ భావజాలం,దేశ భక్తి నరనరాన జీర్ణించుకున్న విద్యా,వ్యాపారవేత నరేష్ నాయక్ వృత్తిరీత్యా హనుమకొండలో స్థిరపడ్డారు.దేశ సంరక్షణ,హిందుత్వవాదం బలోపేతానికి మోడీ చేస్తున్న సంస్కరణలకు ఆకర్షితులై నరేష్ ఈనెల 30వ తేదీన మానుకోట జిల్లా కేంద్రంలో బిజెపిరాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు ఆధ్వర్యంలో భాజపాలో చేరేందుకు రంగం సిద్దం చేసుకున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి భాజాపా క్యాడర్,నాయకులతో పాటు రాష్ట్ర నాయకులను కలిసి సంప్రదింపులు జరిపారు. ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు.ఇంతే కాకండా ప్రజలు,యువత మన్ననలు పోందుతూ తనకు తోడుగా నడవాలని పిలుపునిచ్చారు. నరేష్ నాయక్ పార్టీలో చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని భాజపా శ్రేణులు భావిస్తున్నారు.ఈ క్రమంలో ఆయా మండల కేంద్రాలనుండి భారీర్యాలీ నిర్వహించి జిల్లా కేంద్రంలో కషాయం కండువా కప్పుకొనేందుకు ప్రణాళికలు చేస్తున్నారు.నియోజవర్గంలోని పలు మండలాధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులతో సంప్రదించి వారి ఆధ్వర్యంలో భాజపాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నామని నరేష్ నాయక్ వివరించారు. హిందుత్వవాదులు,యువత స్వచ్ఛందంగా తరలివచ్చి కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు.



## టాపర్స్ విద్యార్థులకు సన్మానం




**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి. జులై 28):-**

జనగామ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో టాపర్స్ విద్యార్థులకు సన్మానం మరియు నగదు పురస్కారం జరిగింది . సహకరించిన మిత్రుడు రమేష్ కుమార్ బజాజ్ జూనియర్ కళాశాల సిడిసి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు అభినందించడం జరిగింది. అలానే విద్యార్థి విద్యార్థులు భవిష్యత్తులో బాగా కష్టపడి చదివి అత్యున్నత స్థానాలను అందుకోవాలని కళాశాలల సిడిసి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు కోరారు. కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బందిని అభినందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పావని మేడం సిడి సి కమిటీ సభ్యులు పోకల లింగయ్య. జీడిగం వీరేశం. జైన వెంకటరమణ తదితరులు పాల్గొనడం జరిగినది.

## మేయర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్, కార్పొరేటర్లు, అధికారులు



**వరంగల్ టౌన్, జులై 28, మేజర్ న్యూస్ సూర్య,**

గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కి కమిషనర్ చాహత్ బాజ్ పాయి, బల్దియాలోని వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది సోమవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్స్ లో పూల మొక్కలు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్లు అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బల్దియా పరిధిలోని కార్పొరేటర్లు, బల్దియా ఉన్నతాధికారులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ సమావేశం

**ములుగు టౌన్, జులై 28, (మేజర్ న్యూస్) :**

ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చా తల్ల రమేష్ మాదిగ, ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యాం బాబు మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం వికలాంగులకు 6 వేలు పెన్షన్, వితంతువులకు 4వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకు ఆగస్టు 13న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి రమేష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఏంపెల్లి జాషువా, కన్నయ్య, నరేష్ మాదిగ, గుంపుల రజినీకర్, పెండాల సుందర్ మాదిగ పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు నెలకు రూ.15 వేలు పింఛన్ మంజూరు చేయాలి

**బీహార్,ఇతర రాష్ట్రాల మాదిరిగా పింఛన్, సంక్షేమ పథకాలు తెలంగాణలో సైతం జర్నలిస్టులకు అమలు చేయాలి..**

**సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన సీనియర్ జర్నలిస్టు వేల్పుల రాజమల్లు యాదవ్..**

**జర్నలిస్టు సంఘాలతో సంబంధం లేకుండా ఒంటరి పోరాటం చేస్తున్న రాజమల్లు యాదవ్..**

**సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ కు ఈ-మెయిల్, ఫేస్ బుక్, ఇన్స్టా గ్రామ్ లలో వినతి..**



**కేసముద్రం, జులై 28:**

రాష్ట్రంలోని ప్రతి జర్నలిస్టుకు నెలకు రూ. 15 వేలు పింఛన్ అందజేయాలని, బీహార్ ఇతర రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు ఇస్తున్న పింఛను సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రాల్లో సైతం జర్నలిస్టులకు పింఛన్ సంక్షేమ పథకాలు ఇప్పించాలని కోరుతూ సీనియర్ జర్నలిస్ట్ వేల్పుల రాజమల్లు యాదవ్ జర్నలిస్టు సంఘాలతో సంబంధం లేకుండా ఒంటరి పోరాటం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్ వేల్పుల రాజమల్లు యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖలోని వివరాలు ఇలా ఉన్నాయి.. బీహార్ రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు నెలకు రూ. 6 వేలు,తమిళనాడు లో రూ. 8 వేలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. బీహార్ లో రూ6 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతూ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తాజాగా నిర్ణయించారు. జర్నలిస్ట్ మరణిస్తే వారి భాగ స్వామి కి నెలకు రూ. 10 వేల పింఛను ఇవ్వాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆంధ్రలో సైతం పథకాలు ఉన్నాయి. ఐతే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నుంచి రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్ట్ లకు అలాంటి పథకాలు అమలులో లేవు. తెలంగాణలో కూడ సీనియర్ జర్నలిస్ట్ లకు జర్నలిజం లో 20 ఏళ్ళు గా పనిచేస్తూ 57-60 ఏళ్ళు దాటిన ప్రతి జర్నలిస్ట్ కు రూ. 15 వేలు పింఛను మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రమాదంలో మరణిస్తే రూ. 5లక్షలు ఇస్తామని ప్రకటించారు. ఐతే జర్నలిస్టులు ప్రమాదంలో మరణించిన, సహజంగా మరణించిన వారి కుటుంబాలకు రైతు భీమా మాదిరిగా రూ. 5 లక్షలు కాకుండా రూ. 10 లక్షలు ఇవ్వాలి. మరణించిన జర్నలిస్ట్ జీవిత భాగస్వామి కి జీవితాంతం వరకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 3 వేల నుంచి రూ. 10వేలకు పెంచాలి. అభయహస్తం లో మహాలక్ష్మి పథకం లా జీవన భృతి రూ. 3 వేలు ఇప్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో సీనియర్ జర్నలిస్టు వేల్పుల రాజమల్లు యాదవ్ ప్రార్థించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టు వేల్పుల రాజమల్లు యాదవ్ గతంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను

కలిసి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు జర్నలిస్టుల కు సంక్షేమ పథకాలు,సీనియర్ జర్నలిస్ట్ లకు పింఛను పథకాన్ని అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లో మొదటి ప్రజాపాలన సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కు తాను,స్థానిక విలేకరులతో కలిసి వినతిపత్రం అంద జేసినట్లు రాజమల్లు యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ముఖ్య మంత్రి సలహాదారు వేం. నరేందర్ రెడ్డి లతో పాటు రాష్ట్ర గవర్నర్ కు సైతం ఈ-మెయిల్స్,పేస్ బుక్ , ఎక్స్,ఇన్స్టా గ్రాం లలో వినతులను పంపించడం జరుగుతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాల కోసం జర్నలిస్ట్ సంఘాలతో సంబంధ%శీ% లేకుండ ఒంటరి పోరాటం చేస్తున్నానని,ప్రజాపాలన లో తోటి విలేకరులతో ఎమ్మెల్యే మురళి నాయక్ కు వినతిపత్రం అందజేసినట్లు సీనియర్ జర్నలిస్టు వేల్పుల రాజమల్లు యాదవ్ తెలిపారు.





## సౌరం రాజు మృతి చాలా బాధాకరం

**ఎనుమాముల, జులై 28, మేజర్ న్యూస్ సూర్య**



గ్రేటర్ వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన సౌరం రాజు ఇటీవల పది రోజుల క్రిందట అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది సోమవారం దశదినకర్మ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ సౌరం రాజు చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబానికి ఓదార్చి మనోధైర్యం తెలిపారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అతని సేవలు గురించి చర్చి దగ్గర టీవీ ద్వారా రాజు పాటలతో చూస్తున్న జనం కంటనీరు పెట్టుకున్నారు అతడు చేసిన సేవ కార్యక్రమాలు గుర్తులు మరువలేని అని మహేష్ అన్నారు ఈ కార్యక్రమంలో సౌరం దేవదాసు. హెచ్ వై డి సౌరం రాజు. సౌరం అలీ బాబు. సౌరం ఐలయ్య. సౌరం అబిలాష్ యూత్ నాయకుడు అఖిల్. జంగాలపెల్లి రాజు. వివిధ నాయకులు పాల్గొన్నారు